Regd No H/NL 18

పడిప్రతి 40 పైసలు

శుక్రవారం 28-11-75

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 48

చూడండి! నెల్లూరు
శేష్‌మహల్‌లో
దేవుడులాంటి మనిషి.
(కలర్)
రోజూ 3 ఆటలు, ఆదివారం 4 ఆటలు
రంగమహల్‌లో
తోటరాముడు
రోజూ 3 ఆటలు

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
29-11-75 తేది శనివారం నుండి
ఉదయం ఆటతో ప్రారంభం
FEAR IS THE KEY
భయంకర అగ్గిపిడుగు
(కలర్)
రోజూ 3 ఆటలు ఆదివారం 4 ఆటలు
బేక్ న్యూమన్ నటించిన క్రొత్త
స్టంటు చిత్రం.

# ఏరివేత కార్యక్రమం కాంగ్రెస్ సంస్థలోకూడా ప్రారంభ మవుతుందా?

**మా హైదరాబాదు విలేఖరి**

అత్యవసర పరిస్థితి అమలులో ఉండగానే జరగాల్సిన పనులలో ముఖ్యమైనది ఏరివేత కార్యక్రమం. ఆఫీసర్లతో ప్రారంభమై, కాంగ్రెసు వాదులకు కూడా వర్తించే సూచనలు కనపడుతున్నాయి.

ఢిల్లీనుండి రాజధానికి చేర్తున్న వార్తల ప్రకారం, యీ ఏరివేత కార్యక్రమం అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశాల అనంతరం ప్రారంభం కావచ్చు. కాని ప్రధాని ఇందిరాగాంధి యీ విషయంలో నిదానంగా పోవాలనుకుంటున్నారట.

డిసెంబరు ఆఖరులోగా పాతకాంగ్రెసు మిత్రులు ఎందరు అధికార కాంగ్రెసు పక్షానికి మద్దతు నిస్తారనేది తేలిపోతుంది. ఇదివరకు కాంగ్రెసునుండి పోయినవారందరూ వ్యక్తిగత కారణాలవల్లనే విడిపోయారు. మద్రాసులో రాజాజీ అనుచరులు చాలా మంది ఆ విధంగా బయటపడినవారే. కేరళ కాంగ్రెసు వాదుల కూడా అటువంటి కి చెందినవారే.

ఒరిస్సాలో కాంగ్రెసునుండి బయట పడినవారు పునఃప్రవేశానికి అంగీకరించిన తర్వాత బిజూపట్నాయక్‌ను మినహాయించాలనే షరతు అంగీకరించక ఆగిపోయారు. ఇదేవిధంగా ప్రతిరాష్ట్రంలోనూ కాంగ్రెసు విధానాలతో విభేదించక, వ్యక్తిగత విషయాలవల్ల దూరంగా ఉండిపోయినవారున్నారు.

అట్లాగే అధికార కాంగ్రెసులో నేవుటూ, విధానాలు విమర్శించలేక పదవులో వున్నవారు కొందరున్నారు; పదవులలోవున్నవారికి హంగుదారులుగా ఉన్నవారు మరికొందరు. కేంద్రనాయకులు వీరిని ఎట్లా వదిలించుకోవడమా అని ఆలోచిస్తున్నారు.

ఈ సంవత్సరాంతానికి దక్షిణ రాష్ట్రాలలో పాతకాంగ్రెసుపూర్తిగా తుడుచుకొనిపోతుంది; కనీసం నామమాత్రంగానైనా అవుతుంది. కర్ణాటకలో వీరేంద్ర పాటిల్ వైఖరి ఏమిటి అనేది తేలలేదు. తమిళనాడులో ఎందరు పాతకాంగ్రెసులో ఉంటారనే సమస్య పరిష్కారమైనట్లే బోర్డుమాత్రం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రోద్యమంలో కలిసిపోయి సమూలంగా ఊడిపోయింది. వేర్పాటువాదులు, సమైక్యవాదులు అనిగాని; పాత, కొత్త కాంగ్రెసు



తెలుగువారింట నవ్వుల పువ్వులు పోసి, పేరు వింటేనే పగలబడి నవ్వేట్లుచేసి, హాస్యరస రాజ్యాన్ని మూడు దశాబ్దాలపాటు మకుటం లేని మహారాజుగా పాలించి, 66 ఏళ్లకే నూరేళ్ళు నింపుకొని, 26తేది కాలగర్భంలో కలసిపోయాడు-

**మన రేలంగి**

వాదులనిగాని భేదంలేకుండా ముఖ్యులంతా గద్దెక్కి కూర్చున్నారు. శ్రీమతి అమ్మన్న రాజా ఏకైక ప్రతినిధి!

అందుచేత కాంగ్రెసువాదుల ఏరివేత కార్యక్రమం దక్షిణ భారతంలో ఏమాత్ర కష్టంకాదు. ఉత్తరాదిలోనే దుష్కరం. కేంద్రమంత్రి మాలవ్యాచేసిన ప్రకటన ఉద్దేశం కాంగ్రెసు విధానాలను అంగీకరించనివారంతా బయటికి నడవడం మంచిదని హెచ్చరించడమే.

ఈసారి ఎన్నికలలో అభ్యర్థులను నిర్ణయించడంలో యీ సూత్రం చాలా ప్రాముఖ్యం వహిస్తుంది. కొందరు నాయకులదృష్టిలో వ్యతిరేకులను ఏరి తీసివేయడంకాక, వారిని చల్లగా దారవిడవడం మంచిదని. అట్లాఅయితే వారిని అవసరాలా ఉపయోగించుకుంటామనేభావన కల్పించవచ్చునుకూడా; తాత్కాలికంగా శత్రుకూటమిలో చేరకుండా అవసరమ్యుకూడా.



ప్రధాని జన్మదిన కానుకగా నె. జి. గ్రంథాలయ సంస్థ మహిళలకొక ప్రత్యేక గ్రంథాలయం బహూకరించింది. ప్రారంభోత్సవ ఫలకంముందు మంత్రి ఆనం వెంకటరెడ్డిగారి సతీమణి శ్రీమతి రమణమ్మ, కోస్తాఅభివృద్ధి సంఘాధ్యక్షురాలు శ్రీమతి భవనం జయప్రద, జి. గ్రం. సంస్థ అధ్యక్షుడు ఎన్. హరిశ్చంద్రారెడ్డి.

ఆంధ్రప్రదేశ్ వరకు యీ వ్యతిరేక శక్తులను లొంగదీసుకోవడం తేలికైన పని కాదు. ఇటు ప్రభుత్వంలోనూ అటు సంస్థలోనూ వీరు కీలకపాత్రలు వహించి వున్నారు. మరి కేంద్రనాయకులు వీరిని ఎట్లా సాగనంపుతారో తెలియదు. ముఖ్యమంత్రికి వదిలితే, ఏరివేత కార్యక్రమం బాగానే చేయగలరు; కాని ఆయనకు మద్దతు నిచ్చేవారు యీ వ్యతిరేక శక్తులకు చెందినవారే! ఇతవరకూ ప్రధాని ఇరవైసూత్రాల కార్యక్రమం అమలు చేయడంలో ముఖ్యమంత్రి వెనుకంజ వేయలేదు. ప్రధాని మన్ననలు పొందారుకూడా!

కాని ఏరివేత కార్యక్రమానికి తగిన యంత్రాంగం ఆయనకులేదు. అందుకే తప్పటడుగులు వేయవచ్చు.

ఇంతవరకూ జిల్లా రాజకీయాల్లో బంట్రంగుల స్వారీ చేస్తున్నారు ముఖ్యమంత్రి. ఈ ఏరివేత కార్యక్రమాన్ని ఆయనకు అప్పగించేతప్పనిసరిగా తన, పర ఎవరనేది నిర్ణయించుకోవాలి. అది కాంగ్రెసుకు పుష్టిని చేకూర్చేది అయివుండాలికూడా. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుతోనే ఆయన ప్రారంభించవలసి వుంటుంది. ముఖ్యంగా మా మిత్రు కాంగ్రెసు వాదులతో ప్రారంభం కావాలి. ఎందుకంటే రబోయే కాంగ్రెసు ప్రభుత్వం వారిమీదఆధారపడి వుంటుంది. ప్రభుత్వ యంత్రాంగం కంటేకూడా కాంగ్రెసు సంస్థ నిర్మాణంపై మున్ముందు కార్యక్రమాలు ఆధారపడి వుంటాయి. ముఖ్యమంత్రికి సర్వాధికారాలువుంటే దీనిని జయప్రదంగా నిర్వహించవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మైపాడు బ్రాంచికి

మైనర్ ఇర్రిగేషన్ శాఖామాత్యులు

శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు

తే 28-11-75 ది ఉదయం 9 గంటలకు

ప్రారంభోత్సవం గావించుచున్నారు.

అందరికీ ఇదే మా ఆహ్వానం, స్వాగతం!


ఈ బ్రాంచిలో అన్ని బ్యాంకింగ్ సౌకర్యాలు గలవు. ఆ ప్రాంతీయులు దీని ప్రయోజనాన్ని పూర్తిగా పొందగలరని ఆశిస్తున్నాము.

డి. ఎల్. నారాయణరావు — బ్రాంచి మేనేజరు, మైపాడు.

ఎ. శ్రీనివాసులు — బ్రాంచి మేనేజరు, నెల్లూరు టవున్.

సేవకు : స్టేట్ బ్యాంక్

ఉచితము!





త్వరపడుడు!

ప్రిస్టీజి ప్రెషర్ కుక్కర్

కొన్నవారికి

రూ 35 విలువగల వస్తువులు ఉచితముగాయివ్వబడును

ముగింపు తేది 31-1-76

7. 5 లీటర్లు రు 270.00

10 లీటర్లు రు 300.00

12 లీటరు రు 335.00

(టాక్సులతోసహా)

విజయా స్టోర్సు

చిన్నబజారు ఫోన్ : 190 నెల్లూరు.

